సమస్యలుంటే సాక్షికి చెప్పండి

మీ సమస్యలు, ప్రజోపయోగ సూచనలు, ఇతర అంశాలను కింద ఫోన్ నంబర్‌కు వాట్సాప్ చేయండి

98490 98674

నంబర్‌ను సంప్రదించండి

క్లుప్తంగా

ఉద్యానవనంలో స్వచ్ఛభారత్



అవగాహన కల్పిస్తున్న తిరుమలనగర్ అసోసియేషన్ ప్రతినిధులు

అగనంపూడి: ఎకో వైజాగ్ కార్యక్రమంలో భాగంగా 87వ వార్డు తిరుమలనగర్ కాలనీలోని వాకింగ్ ట్రాక్, ఉద్యానవనం, జిమ్, ఆటస్థలాల్లో పేరుకుపోయిన చెత్తా, చెదారాన్ని శుభ్రం చేశారు. తర్వాత అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో తిరుమలనగర్ అసోసియేషన్ ప్రతినిధులు నాగభూషణం, విశ్వేశ్వరరావు, పరమానందం, మహేష్, వసంత్‌రెడ్డి, సోమరాజు, గౌరీశ్వరరావు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన అవసరం



ప్లకార్డులు ప్రదర్శిస్తున్న ప్రతినిధులు

గాజువాక: విశ్వమానవ సంక్షేమ సంఘం, వైజాగ్ చిల్డ్రన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ నిబంధనలు, సిగ్నళ్లపై ఆదివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పాతగాజువాక జంక్షన్‌లో ప్లకార్డులతో ప్రచారం చేశారు. రెడ్‌సిగ్నల్ ఉన్నప్పుడు రోడ్డు దాటవద్దని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, హెల్మెట్లు ధరించాలని, ద్విచక్ర వాహనాలపై ముగ్గురు, నలుగురు వ్యక్తులు ఒకేసారి ప్రయాణించవద్దని సూచించారు. కార్యక్రమంలో సంఘాల ప్రతినిధులు మస్తాన్‌రావు, పి.సతీష్, బి.అప్పారావు, స్వర్ణలత పాల్గొన్నారు.

శభాష్.. పోలీస్



ఉద్యోగి మల్లేశ్వరరావును కుటుంబ సభ్యులకు అప్పగిస్తున్న పోలీసులు

ఉక్కునగరం: ఆర్థిక బాధలు తట్టుకోలేక ఆత్మహత్య చేసుకుంటానిని కుటుంబ సభ్యులకు చెప్పిన వ్యక్తిని స్టీల్‌ప్లాంట్ పోలీసులు అరగంటలో వెతికి పట్టుకున్నారు. వివరాలు.. స్టీల్‌ప్లాంట్ బ్లాస్ట్‌ఫర్నేస్–3 కేస్ట్ హౌస్‌లో సీనియర్ టెక్నీషియన్‌గా పని చేస్తున్న కె. మల్లేశ్వరరావు (41) కుటుంబంతో ఉక్కునగరం సెక్టార్–9లో నివసిస్తున్నారు. ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారు. శనివారం ఉదయం షిఫ్ట్‌కు వెళ్లిన మల్లేశ్వరావు సాయంత్రం ఇంటికి రాలేదు. ఇంట్లో వాళ్లు ఫోన్ చేయగా తాను ఆత్మహత్య చేసుకుంటానని చెప్పి ఫోన్ అపేశారు. దీంతో వారు స్టీల్‌ప్లాంట్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీఐ కేశవరావు అతన్ని పట్టుకునేందుకు వెంటనే బృందాన్ని ఏర్పాటు చేశారు. హెడ్ కానిస్టేబుల్ ఎం. అప్పలరాజు, కానిస్టేబుళ్లు మదీనా, రమేష్ టెక్నాలజీను ఉపయోగించి అతన్ని పట్టుకున్నారు. అనంతరం మల్లేశ్వరరావును కుటుంబ సభ్యులకు అప్పగించారు.

శాకాహారంతో ఆరోగ్యం



కొరాడలో ర్యాలీ నిర్వహిస్తున్న ప్రతినిధులు

పెదగంట్యాడ: పత్రీజీ పిరమిడ్ స్పిరిచ్యువల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మీసాల శివగణేశ్వరరావు అధ్యక్షతన చిన కోరాడ గ్రామంలో శాకాహార ర్యాలీని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాకాహారంతో ఆరోగ్యంగా జీవించవచ్చునన్నారు. కార్యక్రమంలో జగదీశ్వరి, అప్పారావు, జయలక్ష్మి, మూర్తి, వర్మరాజు, భాగ్య గౌరి, ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గణతంత్ర దినోత్సవం

మురిసిన మువ్వన్నెల జెండా

గాజువాక: భారత 76వ గణతంత్ర దినోత్సవాన్ని గాజువాక నియోజకవర్గంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. పలు ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేటు సంస్థలు, విద్యా సంస్థల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను గుర్తు చేసుకున్నారు. మహానుభావుల పట్టుదల, కార్యదీక్ష ప్రతిఒక్కరికీ స్ఫూర్తికావాలని అతిథులు పిలుపునిచ్చారు.

● జీవీఎంసీ గాజువాక జోనల్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ శేషాద్రి జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఎ.జె.స్టాలిన్, అధికారులు వరప్రసాద్, బి.వి.రామారావు, ఈశ్వరి పాల్గొన్నారు.

● స్థానిక చైతన్యనగర్ బుద్ధ గ్రంథాలయంలో కార్పొరేటర్ ఎ.జె.స్టాలిన్ జాతీయ జెండా ఆవిష్కరించారు. గ్రంథాలయ నిర్వాహకులు ఎస్.వి.సుబ్బారావు, దాసరి సుధాకర్, బాపయ్య పాల్గొన్నారు.

మురిసిన త్రివర్ణ పతాకం

పెదగంట్యాడ : జీవీఎంసీ 75వ వార్డు పెదగంట్యాడ జంక్షన్‌లో నిర్వహించిన వేడుకలకు వైఎస్సార్ సీపీ గాజువాక సమన్వయకర్త తిప్పల దేవన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే తిప్పల గురుమూర్తిరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మార్టుపూడి పరదేశి, గొందేశి శ్రీనివాస రెడ్డి,పల్లా చినతల్లి, కొయ్య భారతి, గంట్యాడ గురుమూర్తి, గొందేశి మహేశ్వరరెడ్డి, గొందేశి వెంకటరమణారెడ్డి, బొడ్డ గోవింద్ పాల్గొన్నారు.

● జీవీఎంసీ 76వ వార్డు నడుపూరులో పైడిమాంబ సంక్షేమ సంఘం అధ్యక్షులు మంత్రి శంకరనారాయణ, ఎం. అచ్చెంనాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఇంటక్ నాయకుడు మంత్రి రాజశేఖర్, కార్పొరేటర్ గంధం శ్రీనివాసరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

● నడుపూరులోని అంబేడ్కర్ విగ్రహం వద్ద ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కులుకూరి మంగరాజు జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో డాక్టర్ రామానుజస్వామి, బెల్లాల పెంటబాబు, బొడ్డు కృష్ణారావు పాల్గొన్నారు.

● జీవీఎంసీ 74వ వార్డు పరిధిలోని పలు ప్రాంతాల్లో వార్డు కార్పొరేటర్ తిప్పల వంశీరెడ్డి జాతీయ జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో ఎన్వై నాయుడు, బొడ్డు గోవింద్, త్రినాథ్, లోకేష్ పాల్గొన్నారు.



గాజువాక జోనల్ కార్యాలయంలో త్రివర్ణ పతాకాన్ని ఎగుర వేస్తున్న జెడ్సీ శేషాద్రి

గణతంత్ర స్ఫూర్తి

ఉక్కునగరం: ఉక్కు త్రిష్ణా మైదానంలో స్టీల్‌ప్లాంట్ డైరెక్టర్ (ప్రాజెక్ట్స్) ఎ.కె. బాగ్చీ ముఖ్య అతిథిగా పాల్గొని జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో డైరెక్టర్లు ఎస్.పి. పాండే, జి.వి.ఎస్. ప్రసాద్, గణేష్, సీవీవో డాక్టర్ కరుణరాజు పాల్గొన్నారు.

● స్టీల్‌ప్లాంట్ ఈడీ (వర్క్స్) బిల్డింగ్ వద్ద జరిగిన కార్యక్రమంలో సీజీఎం (వర్క్స్) ఆర్. మొహంతి జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో జీఎంలు పి.ఎస్. రావు, గౌతమ్, వీరేశం, ఉత్తమ బ్రహ్మ, హెచ్‌ఆర్ జీఎం ఎన్. భాను తదితరులు పాల్గొన్నారు.

● ఉక్కు డీఏవీ పాఠశాలలో చైర్మన్ మహీధర్ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

● ఉక్కు అధికారుల సంఘం (సీ) భవన్‌లో విశ్రాంత జీఎం వై.కె. గార్గ్ జెండా ఎగురువేసి అంబేడ్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీ నాయకులు కాటం చంద్రరావు, కె.వి.డి. ప్రసాద్, చంద్ర వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

త్రివర్ణ పతాకం రెపరెపలు

అక్కిరెడ్డిపాలెం: ఆటోనగర్ వాసీవాలో అధ్యక్షుడు సజ్జా పాండు రంగ ప్రసాద్ , ఏపీఐఐసీ ఆటోనగర్ ఐలాలో కమిషనర్ ఎ.కిషోర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఐలా చైర్మన్ కె.సత్యనారాయణ, వైస్ చైర్మన్ కొల్లి ఈశ్వరరావు, కోశాధికారి బి.పద్మజ, సంయుక్త కార్యదర్శి రామకృష్ణంరాజు పాల్గొన్నారు.

● భెల్ క్రీడా మైదానంలో నిర్వహించిన 76వ రిపబ్లిక్ డే వేడుకల్లో సంసిద్ధ స్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

● మింది జిల్లా పరిషత్ హై స్కూల్లో జాతీయ జెండాను హెచ్ఎం పి.వి.ఎస్.ఎస్.ఎస్.ఆంజనేయ , అక్కిరెడ్డిపాలెంలో హెచ్ఎం ఎం.ఎల్.ఎస్.కాంతం జాతీయ జెండాను ఆవిష్కరించారు.



బుద్ధ గ్రంథాలయంలో..



చైతన్య మహిళా డిగ్రీ కళాశాలలో..

● పంచవటీలో జాతీయ జెండాను 68వ వార్డు కార్పొరేటర్ గుడివాడ అనూష ఆవిష్కరించారు. కార్యక్రమంలో గుడివాడ లతీష్, పోవా ప్రతినిధులు చిన్నారావు, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

● 69వ వార్డు కార్పొరేటర్ కాకి గోవింద రెడ్డి పలు ఎంపీపీ స్కూల్స్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించారు.

ఘనంగా గణతంత్ర సంబరం

అగనంపూడి: లంకెలపాలెం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం ఆవరణలో సబ్ రిజిస్ట్రార్ ఎం.అప్పారావు మూడు రంగుల జెండాను ఎగురవేశారు.

● 87వ వార్డు వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో వార్డు ఇన్‌చార్జి కోమటి శ్రీనివాసరావు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు కోమటి రమాదేవి, వడ్లపూడి ఈశ్వరరావు, బొడ్డేటి మోదినాయుడు, బెన్నంనాయుడు పాల్గొన్నారు.

● దువ్వాడ విజ్ఞాన్ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రిన్సిపాల్ సుధాకర్, రెక్టార్ వి.మధుసూదనరావు పతాకావిష్కరణ చేశారు.

● 86వ వార్డు ద్వారకాపురి వుడా ఫేజ్–2 కాలనీలో వార్డు కార్పొరేటర్ లేళ్ల కోటేశ్వరరావు మూడు రంగుల జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు ఎస్.జగన్నాథరావు, కెఎంఎ నారాయణ స్వామి పాల్గొన్నారు.

● 79వ వార్డు లంకెలపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం నాగేశ్వరరావు పతాకావిష్కరణ చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ రౌతు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

● 85వ వార్డు నిస్ట్ ఎంబీఏ, ఎంసీఏ కళాశాలలు, ఐటీఐ ఆవరణల్లో నిస్ట్ విద్యా సంస్థల చైర్‌పర్సన్ బలుసు వీర రాజమ్మ, ఆనంద్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బలుసు ఆనందరావు పతాకావిష్కరణ చేశారు. మెరిట్ విద్యార్థులకు పారితోషికం అందించారు.

● కణితి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం బి.సూర్యప్రకాశరావు మువ్వెన్నల జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ బొండా జగన్నాథం, విజయరామరాజు పాల్గొన్నారు.

● దువ్వాడ రైల్వేస్టేషన్ రోడ్డులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు ఎ.మురళీధర్‌రెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించారు.

● 85వ వార్డు అగనంపూడిలో ఎక్స్‌సర్వీస్‌మెన్ ఫెడరేషన్, పైడిమాంబ ఆర్మీ అసోసియేషన్ ఆధ్వర్యంలో పెదమడకలో నిర్వహించిన కార్యక్రమంలో ఇల్లపు ప్రసాద్, బి.సత్యనారాయణ, సోమశేఖర్, దశేంద్ర పాల్గొన్నారు.

● పాత అగనంపూడి మహాత్మాగాంధీ సేవాసంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు చిత్తా రామారావు మూడు రంగుల జెండాను ఎగురవేశారు.

● సిద్ధార్థ నగర్ అంబేడ్కర్ పార్క్ లో దువ్వాడ సీఐ కె.మల్లేశ్వరరావు పతాకావిష్కరణ చేశారు. కార్యక్రమంలో ఎస్ఐ శ్రీనివాసరావు, అసోసియేషన్ ప్రతినిధులు నాగేశ్వరావు, జే ఎస్ మూర్తి, సూర్యనారాయణ, వాసు పాల్గొన్నారు



ఆటోనగర్‌లో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఐలా కమిషనర్ కిషోర్



పంచవటీలో జెండా ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ గుడివాడ అనూష



మింది జెడ్పీ హై స్కూల్లో..



భెల్ క్రీడా మైదానంలో విద్యార్థుల విన్యాసాలు



పెదగంట్యాడ జంక్షన్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ గాజువాక సమన్వయకర్త తిప్పల దేవన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే తిప్పల గురుమూర్తిరెడ్డి తదితరులు



నడుపూరులో గాంధీజీకి నివాళులు



74వ వార్డులో జెండా ఎగురవేస్తున్న కార్పొరేట్ తిప్పల వంశీరెడ్డి



స్టీల్‌ప్లాంట్‌లో ప్రసంగిస్తున్న డైరెక్టర్ బాగ్చీ



ఉక్కు ఈడీ బిల్డింగ్ వద్ద జెండా వందనం చేస్తున్న సీజీఎం మొహంతి, ఉన్నతాధికారులు



సాంస్కృతిక ప్రదర్శనలో ఉక్కు డీఏవీ పాఠశాల విద్యార్థులు



ఉక్కు అధికారుల సంఘం భవనంలో..



87వ వార్డు వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో..



పిరమిడ్ ప్రదర్శనలో విద్యార్థులు



గౌరవవందనం చేస్తున్న సీఐ మల్లేశ్వరరావు

రూ.600 కోట్ల టార్గెట్

అక్కిరెడ్డిపాలెం: భెల్ (హెచ్‌పీవీపీ) యూనిట్‌లో ఈడీ జి.సుబ్రహ్మణ్యం సీనియర్ కార్మికుడు కె.దేముడుతో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరింపచేశారు. ఈడీ మాట్లాడుతూ 2025–2026 ఆర్థిక సంవత్సరంలో రూ.600 కోట్ల లక్ష్యాన్ని సాధించడానికి కృషి చేస్తామన్నారు. యూనిట్‌ను మరింత ఉన్నత స్థాయికి తీసుకువెళ్లడానికి ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికుల భాగస్వామ్యం అవసరమన్నారు.



సీనియర్ కార్మికుడు దేముడుతో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరింప జేస్తున్న భెల్ ఈడీ సుబ్రహ్మణ్యం

దేశంలో అగ్రగామిగా దువ్వాడ వీఎస్ఈజెడ్

అగనంపూడి: తొమ్మిది నెలల్లో గణనీయమైన ఎగుమతులతో భారతదేశంలో అగ్రగామిగా తీర్చిదిద్దడంలో సెజ్, యూనిట్లు యాజమాన్యాలు, వీఎస్ఈజెడ్ సిబ్బంది కృషి ఎనలేనిదని దువ్వాడ వీఎస్ఈజెడ్ జోనల్ డెవలప్‌మెంట్ కమిషనర్ ముప్పాళ్ల శ్రీనివాసరావు అన్నారు. దువ్వాడలోని సెజ్ ఆవరణలో పతాకావిష్కరణ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతేడాది ఏప్రిల్ ఒకటి నుంచి 2024 ఏడాది చివరికి రూ.1,77,533 కోట్ల మేర వస్తువులు, సేవల ఎగుమతులు సాధించామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డెవలప్‌మెంట్ కమిషన్ రోషి అపరంజి కొరాతి, జెడీసీలు ప్రవీణ్‌కుమార్, వరప్రసాద్ వర్మ పాల్గొన్నారు.



పతాకావిష్కరణ చేస్తున్నజోనల్ డీసీ ముప్పాళ్ల శ్రీనివాసరావు

ఉత్తమ సేవలకు పురస్కారం

పెదగంట్యాడ: గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని నగరంలో నిర్వహించిన వేడుకల్లో భాగంగా ఉత్తమ సేవలందించిన వారికి జిల్లా కలెక్టర్ హరేందిర ప్రసాద్ పలువురికి ప్రశంసా పత్రాలు అందజేశారు. అందులో భాగంగా పెదగంట్యాడ ఇన్‌చార్జి సబ్‌రిజిస్ట్రార్ మెండ లావణ్య కిశోర్‌కి, గంగవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పీజీటీ (కెమిస్ట్రీ)గా పని చేస్తున్న పాలగుమ్మి రాజారావు కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకున్నారు.



కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకుంటున్న ఇన్‌చార్జి సబ్‌రిజిస్ట్రార్ కిశోర్, ఉపాధ్యాయుడు రాజారావు



విజయవాడలో ట్రాన్స్‌కో సీఎండీ చక్రధర్‌బాబు చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న గాజువాక ఏఎల్ఎం అన్సర్ వలి

రాజ్యాంగానికి పాలకులు తూట్లు

అగనంపూడి: దేశంలోని అన్ని వర్గాలకు సమన్యాయం చేయడం కోసం రూపొందించిన రాజ్యాంగాన్ని ప్రభుత్వాలు పరిహాసం చేస్తున్నాయని విశాఖ ఉక్కు పరిరక్షణ కమిటీ నాయకులు డి.ఆదినారాయణ, మార్పు దానయ్య ఆరోపించారు. సమన్యాయం కోసం బీఆర్ అంబేడ్కర్, బాబూ రాజేంద్రప్రసాద్ నాయకత్వంలో రాజ్యాంగా రచిస్తే వాటిని పెట్టుబడిదారులు, కార్పొరేట్లకు కొమ్ము కాస్తూ ప్రజల హక్కులను కాల రాస్తున్న కేంద్ర ప్రభుత్వం వైఖరి మారకపోతే ప్రజల్లో తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు వి.శ్రీనివాసరావు, సీహెచ్.నాగరాజు, పిల్లా కామేష్, ఈశ్వరరావు పాల్గొన్నారు.



అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న ఉక్కు పరిరక్షణ కమిటీ నాయకులు

వైభవంగా కుంచాలమ్మ, దుర్గాలమ్మ తీర్థం

అక్కిరెడ్డిపాలెం: జీవీఎంసీ 68వ వార్డు అక్కిరెడ్డిపాలెం గ్రామ దేవతలు కుంచాలమ్మ, దుర్గాలమ్మ అమ్మవార్ల తీర్థమహోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. అమ్మవార్లను వైఎస్సార్ సీపీ గాజువాక సమన్వయకర్త తిప్పల దేవన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకట్రామయ్య, కార్పొరేటర్ గుడివాడ అనూష, వైఎస్సార్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గుడివాడ లతీష్, నాయకులు సంగ్రాన నూకరాజు, గొంతిన వెంకటలక్ష్మి, బొడ్డ గోవింద్ తదితరులు దర్శించుకున్నారు.



దుర్గాదేవిని దర్శించుకుంటున్న వైఎస్సార్‌సీపీ గాజువాక సమన్వయకర్త తిప్పల దేవన్ రెడ్డి



కుంచాలమ్మను దర్శించుకుంటున్న మాజీ ఎమ్మెల్యే చింతలపూడి

సేవలోనే సంతృప్తి

ఉక్కునగరం: స్పందన చేయూత ఫౌండేషన్ చేస్తున్న సేవలు అభినందనీయమని విజయనగరం జిల్లా తాటిపూడికి చెందిన సత్యసాయి దివ్యామృతం స్వామీజీ అన్నారు. స్థానిక స్పందన చేయూత ఫౌండేషన్ నాలుగో వార్షికోత్సవం ఆదివారం సీ భవన్‌లో నిర్వహించారు.స్వామీజీ మాట్లాడుతూ ప్రకృతి మానవునికి ఎంతో సంపద ఇచ్చిందని, సాటి మానవునికి సహాయం చేయడంలోనే తృప్తి, ఆనందం లభిస్తుందన్నారు. లయన్స్ క్లబ్ పూర్వ జిల్లా గవర్నర్ డాక్టర్ ఎ. పాలరావు, నన్నయ్య యూనివర్సిటీ మాజీ వీసీ ఎం. ముత్యాల నాయుడు, ఫౌండేషన్ చైర్మన్ బుచ్చిరాజు తదితరులు అనాథ మృత దేహాలను తరలించడానికి స్పందన చేయూత, అభయ ఫౌండేషన్లు సంయుక్తంగా రూ.7 లక్షల వ్యయంతో కొనుగోలు చేసిన మారుతీ వ్యాన్‌ను అనకాపల్లి దేవా ఫౌండేషన్‌కు అందజేశారు. కార్యక్రమంలో ఫౌండర్ ఈఎస్ఆర్ రాజు, అభయ ఫౌండేషన్ ఫౌండర్ రవి కలిదిండి తదితరులు పాల్గొన్నారు.



దేవా ఫౌండేషన్‌కు మారుతీ వ్యాన్ తాళాలు అందజేస్తున్న స్వామీజీ

అప్పన్నకు విశేషంగా ఆర్జిత సేవలు

సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామికి ఆదివారం ఆర్జిత సేవలు విశేషంగా జరిగాయి. ఉదయం 7 గంటల నుంచి స్వర్ణపుష్పార్చన ఘనంగా నిర్వహించారు. ఆలయ కల్యాణమండపంలో వేదికపై స్వామివారి ఉత్సవ మూర్తులు గోవిందరాజస్వామి, శ్రీదేవి, భూదేవిలను అధిష్ఠింపజేశారు. విష్వక్సేన పూజ, పుణ్యాహవచనం జరిపి, 108 స్వర్ణసంపెంగలతో అష్టోత్తరశతనామావళి పూజ నిర్వహించారు. ఉభయదాతలకు స్వామివారి ప్రసాదం, శేషవస్త్రాలను అందజేశారు.

వైభవంగా నిత్యకల్యాణం : శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామికి ఆదివారం నిత్యకల్యాణం వైభవంగా జరిగింది. ఆలయ కల్యాణమండపంలో వేదికపై స్వామివారిపై ఉత్సవమూర్తులను వేంజేపచేసి ఉదయం 9.30 గంటల నుంచి కల్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. విష్వక్సేనపూజ, పుణ్యాహవచనం, కంకణధారణ, యజ్ఞోపవీతం, జీలకర్రబెల్లం, మాంగళ్యధారణ, తలంబ్రాలు తదితర ఘట్టాలతో కల్యాణాన్ని జరిపారు. ఉభయదాతలకు స్వామివారి అక్షింతలు, ప్రసాదం, శేషవస్త్రాలను అందించారు.



స్వర్ణపుష్పాలతో ప్రదక్షిణ చేస్తున్న అర్చకుడు, భక్తులు